# జనరల్ స్టడీస్

## ఎకానమీ

### మూలధన మార్కెట్ (CAPITAL MARKET)

✪ కార్పొరేట్ సంస్థలకు, వ్యక్తులకు స్వల్పకాల రుణాలు ఇచ్చే మార్కెట్ ఏది?

జ: ద్రవ్య మార్కెట్

✪ పారిశ్రామిక వర్గాలు, సంస్థలు, వ్యక్తులకు దీర్ఘకాల రుణాలు అందించే మార్కెట్ ఏది?

జ: మూలధన మార్కెట్

✪ ప్రభుత్వం రుణాలు సేకరించే మార్కెట్‌ను ఏమంటారు?

జ: గిల్ట్ ఎడ్జ్ మార్కెట్ (Gilt Edge)

✪ గిల్ట్ ఎడ్జ్ అంటే అర్థం ఏమిటి?

జ: అత్యంత శ్రేష్ఠమైన, బంగారంతో సమానమైన అని అర్థం

✪ రుణ గ్రహీత రుణం తీసుకున్నట్లు ఇచ్చే హామీ పత్రాన్ని ఏమంటారు?

జ: సెక్యూరిటీలు

✪ కంపెనీ చట్టం ప్రకారం రిజిస్టర్ చేసిన సంస్థలను ఏమని పిలుస్తారు?

జ: కార్పొరేట్ సంస్థలు

✪ ప్రాథమిక మార్కెట్ అంటే ఏమిటి?

జ: కంపెనీలు కొత్తగా వాటాలు జారీ చేసి, రుణాలను సేకరించే మార్కెట్

✪ ప్రజలకు వాటాలు (Shares) విక్రయించడం ద్వారా మూలధనం సేకరించే విధానాన్ని ఏమంటారు?

జ: పబ్లిక్ ఇష్యూ

✪ పాత సెక్యూరిటీల క్రయ విక్రయాలు జరిగే మార్కెట్ ఏది?

జ: సెకండరీ మార్కెట్

✪ సెకండరీ మార్కెట్‌లో ఉన్న భాగాలు ఏవి?

జ: 1. స్టాక్ ఎక్స్ఛేంజ్

2. ఓవర్ ద కౌంటర్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (OTCEIL)

✪ పబ్లిక్ ఇష్యూకు ఉన్న మరో పేరు ఏది?

జ: ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (IPO)

✪ కంపెనీలు తమ వాటా విక్రయానికి ఇచ్చే ప్రకటనలను ఏమంటారు?

జ: ప్రాస్పెక్టస్

✪ కంపెనీ తొలిసారి మినహా ప్రజలకు వాటా జారీ చేసే విధానం ఏది?

జ: ఫాలో ఆన్ పబ్లిక్ ఆఫర్

✪ కంపెనీ వాటాలను ఏమంటారు?

జ: షేర్లు

✪ సెక్యూరిటీలు, వాటాల క్రయ విక్రయాల కోసం కంపెనీలు నియమించిన మధ్యవర్తులు ఎవరు?

జ: బ్రోకర్లు

✪ కంపెనీలు కేవలం గుర్తించిన వ్యక్తులు, సంస్థలకు మాత్రమే వాటా జారీ చేసే విధానం ఏది?

జ: ప్రైవేట్ ప్లేస్‌మెంట్

✪ కంపెనీ ప్రస్తుత వాటాదారులకు మాత్రమే మళ్లీ వాటా విక్రయించే పద్ధతి ఏది?

జ: రైట్స్ టు ఇష్యూ.

✪ సెకండరీ మార్కెట్‌ను సాధారంగా ఎలా వ్యవహరిస్తారు?

జ: షేర్ మార్కెట్/ స్టాక్ మార్కెట్/ స్టాక్ ఎక్స్ఛేంజ్

✪ ఆసియాలో మొదటి స్టాక్ ఎక్స్ఛేంజ్‌ని ఎక్కడ ప్రారంభించారు?

జ: బొంబాయిలోని దలాల్ స్ట్రీట్‌లో

✪ ఆసియాలో మొదటి స్టాక్ ఎక్స్ఛేంజ్ ఏది?

జ: బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజ్ (BSE)

✪ నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (NSE) ఎక్కడ ఉంది?

జ: ముంబయి

✪ NSE ని సిఫారసు చేసిన కమిటీ ఏది?

జ: నాదకర్ణి కమిటీ

✪ NSE ని ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?

జ: 1992

✪ BSEలో లిస్ట్ అయిన కంపెనీలు ఎన్ని?

జ: 30

✪ BSE ప్రవేశపెట్టిన డొలెక్స్ (Dollex) అంటే ఏమిటి?

జ: డాలర్ ప్రైస్ ఇండెక్స్

✪ BSE సెన్సెక్స్ కోసం తీసుకున్న ఆధార సంవత్సరం ఏది?

జ: 1978 – 79

✪ NSE నిఫ్టీ (NIFTY) సూచీని ఏ సంవత్సరంలో ప్రవేశపెట్టింది?

జ: 1996, ఏప్రిల్ 1

✪ మల్టీ కమోడిటీ ఎక్ఛేంజ్‌లు (MCE) వేటిపై భవిష్యత్ ఒప్పందాలు, క్రయవిక్రయాలు జరుపుతాయి?

జ: వాణిజ్య పంటలు

✪ MCE లను నియంత్రించే సంస్థ ఏది?

జ: ఫార్వర్డ్ మార్కెట్స్ కమిషన్ (FMC)

✪ FMC ప్రధాన కేంద్రం ఎక్కడ ఉంది?

జ: ముంబయి

✪ భారత్ చిన్న కంపెనీల వాటా విక్రయానికి ఏర్పాటు చేసిన స్టాక్ ఎక్స్ఛేంజ్ ఏది?

జ: ఓవర్ ద కౌంటర్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (OTCEIL)

✪ OTCEIL ని ఎప్పుడు స్థాపించారు?

జ: 1990

✪ OTCEIL ప్రధాన కేంద్రం ఎక్కడ ఉంది?

జ: ముంబయి

✪ ఇంటర్ కనెక్టెడ్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ICSEIL) ను ఎందుకు స్థాపించారు?

జ: దేశంలోని అన్ని స్టాక్ ఎక్స్ఛేంజ్‌లను ఆన్‌లైన్‌లో అనుసంధానం చేయడానికి

✪ ICSEIL ను ఎప్పుడు స్థాపించారు?

జ: 1998

✪ ICSEIL ఎక్కడ ఉంది?

జ: ముంబయి

✪ SEBI ని విస్తరించండి.

జ: సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా

✪ SEBI ని ఎప్పుడు స్థాపించారు?

జ: 1988, ఏప్రిల్ 12

✪ SEBI ఎక్కడ ఉంది?

జ: ముంబయి

✪ స్టాక్ మార్కెట్లపై నియంత్రణ అధికారం ఉన్న సంస్థ ఏది?

జ: సెబీ

✪ సెబీని ఏ శాఖ ఏర్పాటు చేసింది?

జ: కేంద్ర ఆర్థిక శాఖ

✪ సెబీకి చట్టబద్ధత ఏ సంవత్సరంలో లభించింది?

జ: 1992, జనవరి 30

✪ కార్పొరేట్ బాండ్లు, సెక్యూరిటీల స్థితిగతులపై ఏర్పాటు చేసిన కమిటీ ఏది?

జ: పాటిల్ కమిటీ

✪ 'సెన్సెక్స్' అనే పదాన్ని తెలిపింది ఎవరు?

జ: దీపక్ మోహనీ (1990)

✪ హర్షద్ మెహతా స్కాంపై BSE నియమించిన కమిటీ ఏది?

జ: జానకీ రామన్ కమిటీ

✪ కేతన్ పరేఖ్ స్కాం (2001) పై నియమించిన కమిటీ ఏది?

జ: ప్రకాష్ మని త్రిపాఠి

✪ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏ సంవత్సరంలో ఏర్పాటైంది?

జ: 1935

✪ RBI ని ఏ సంవత్సరంలో జాతీయం చేశారు?

జ: 1949

✪ RBI ప్రస్తుత గవర్నర్ ఎవరు?

జ: ఉర్జిత్ పటేల్

✪ షేర్లు అంటే ఏమిటి?

జ: కంపెనీల్లో వాటాలు

✪ మూలధన మార్కెట్ ఏ కాలానికి చెందింది?

జ: దీర్ఘకాలం

✪ ద్రవ్య మార్కెట్ ఏ కాలానికి చెందింది?

జ: స్వల్పకాలం

## అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు

✪ 'బ్రిటన్ వుడ్స్ కవలలు' అని ఏ సంస్థలకు పేరు?

జ: IMF, IBRD

✪ IMF ను విస్తరించండి.

జ: ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ (అంతర్జాతీయ ద్రవ్య నిధి)

✪ IMF ఎక్కడ ఉంది?

జ: వాషింగ్టన్

✪ IMF ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?

జ: 1945, డిసెంబరు 27

✪ IMF లో అధిక కోటా ఉన్న దేశం ఏది?

జ: అమెరికా

✪ IMF ఎప్పటి నుంచి పని చేయడం ప్రారంభించింది?

జ: 1947, మార్చి 1

✪ IMFలో మొత్తం సభ్య దేశాల సంఖ్య ఎంత?

జ: 188

✪ అంతర్జాతీయ ద్రవ్య సమస్యల పరిష్కారానికి IMF వేటిని ప్రవేశ పెట్టింది?

జ: స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ (SDR)

✪ SDR లను IMF ఏ సంవత్సరంలో ప్రవేశ పెట్టింది?

జ: 1969

✪ SDR లను ఏమని పిలుస్తారు?

జ: పేపర్ గోల్డ్ (పత్ర బంగారం)

✪ IMFలో అధిక ఓటు హక్కు ఉన్న దేశం ఏది?

జ: అమెరికా

✪ పుణె (మహారాష్ట్ర)లో భారత ప్రభుత్వం, IMF సంయుక్తంగా నిర్వహిస్తున్న సంస్థ ఏది?

జ: ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంక్ మేనేజ్‌మెంట్

✪ IBRD ని విస్తరించండి.

జ: ఇంటర్నేషనల్ బ్యాంక్ ఫర్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ డెవలప్‌మెంట్

✪ IBRD ని సాధారణంగా ఏమని పిలుస్తారు?

జ: ప్రపంచ బ్యాంక్

✪ IBRD ని ఎప్పుడు స్థాపించారు?

జ: 1945

✪ ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ (IFC) ను ఎప్పుడు స్థాపించారు?

జ: 1956

✪ IFC ఎక్కడ ఉంది?

జ: వాషింగ్టన్

✪ IDA ను విస్తరించండి.

జ: ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ

✪ IDA ని ఎప్పుడు, ఎక్కడ స్థాపించారు?

జ: 1960 – వాషింగ్టన్

✪ ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ADB) ప్రధాన కేంద్రం ఎక్కడ ఉంది?

జ: మనీలా (ఫిలిప్పైన్స్)

✪ ADB ని ఏ సంవత్సరంలో స్థాపించారు?

జ: 1966

✪ న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ (NDB) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?

జ: షాంఘై (చైనా)

✪ ఆసియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్‌ని (AIIF) ఎప్పుడు స్థాపించారు?

జ: 2014, అక్టోబరు 21

✪ AIID ప్రధాన కేంద్రం ఎక్కడ ఉంది?

జ: బీజింగ్

www.eenadupratibha.net

### నమూనా ప్రశ్నలు

**1.** పబ్లిక్ ఇష్యూకు మరో పేరు ఏది?

1) ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (IPO) 2) ఇంటీరియర్ పాలసీ ఆఫర్ 3) ఇనీషియల్ పాలసీ ఆఫర్ 4) ఏదీకాదు

**2.** కంపెనీ వాటాలను ఏమంటారు?

1) షేర్లు 2) డిబెంచర్లు 3) బుల్ 4) బేర్

**3.** సెకండరీ మార్కెట్‌ను ఏ అంశం తెలుపుతుంది?

1) షేర్ మార్కెట్ 2) స్టాక్ మార్కెట్ 3) స్టాక్ ఎక్స్ఛేంజ్ 4) అన్నీ

**4.** నాదకర్ణి కమిటీ సిఫారసుతో ఏర్పాటైన సంస్థ ఏది?

1) SEBI 2) NSE 3) BSE 4) అన్నీ

**5.** నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌ని ఏర్పాటు చేసిన సంస్థలు ఏవి?

1) IDBI 2) UTI 3) LIC 4) PNB

1) 1, 2 2) 2, 3 3) 1, 2, 3 4) 1, 2, 3, 4

**6.** దీర్ఘకాల రుణాలు అందించే మార్కెట్ ఏది?

1) ద్రవ్య మార్కెట్ 2) రుణ మార్కెట్ 3) మూలధన మార్కెట్ 4) ఏదీకాదు

**7.** పాత సెక్యూరిటీ క్రయ విక్రయాలు జరిగే మార్కెట్ ఏది.?

1) ప్రాథమిక మార్కెట్ 2) ద్రవ్య మార్కెట్ 3) మూలధన మార్కెట్ 4) పరపతి మార్కెట్

**8.** అంతర్జాతీయ ద్రవ్యనిధి (IMF) ఎక్కడ ఉంది?

1) మనీలా 2) వాషింగ్టన్ 3) ఫిలిప్పైన్స్ 4) చికాగో

**9.** పత్ర బంగారాన్ని (Paper Gold) ప్రవేశపెట్టిన ద్రవ్య సంస్థ?

1) IMF 2) IBRD 3) ప్రపంచ బ్యాంక్ 4) అన్నీ

**సామాజిక రంగం – అభివృద్ధి**

- 2011 గణాంకాల ప్రకారం భారతదేశ అక్షరాస్యత 74% .
- గ్రామీణ భారతదేశ అక్షరాస్యత 69%.
- భారతదేశంలో స్త్రీల అక్షరాస్యత రేటు 65.46%.
- భారతదేశంలో పురుషుల అక్షరాస్యత రేటు 82.14%.

**జవాబులు**

1–1; 2–1; 3–4; 4–2; 5–4; 6–3; 7–3; 8–2; 9–1.

**రచయిత: దాసరి రాజేందర్**